# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :99 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: మంగళవారం 11-06-2024 | పేజీలు:4 వెల: 2.00


## మణిపూర్ సీఎం సెక్యూరిటీ కాన్వాయ్‌పై మిలిటెంట్ల దాడి

ఇంఫాల్: మణిపూర్(మణిపూర్) సీఎం ఎన్ బీరేన్ సింగ్ సెక్యూరిటీ కాన్వాయ్‌పై అనుమానిత మిలిటెంట్లు దాడి చేశారు. కంగ్‌పోక్పి జిల్లాలో ఇవాళ ఉదయం ఈ అటాక్ జరిగింది. ఆ దాడిలో ఒకరు గాయపడినట్లు పోలీసులు వెల్లడించారు. ఇటీవల హింస చోటుచేసుకున్న జిరిబమ్ జిల్లాకు కాన్వాయ్ వెళ్తున్న సమయంలో దాడి జరిగింది. సెక్యూర్టీ దళాలపై మిలిటెంట్లు పలుమార్లు ఫైరింగ్ జరిపారు. అయితే ఆ దాడిని భద్రతా బలగాలు తిప్పికొట్టాయి. జాతీయ రహదారి 53పై ఉన్న కొట్లెన్ గ్రామం వద్ద ప్రస్తుతం ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఎదరుకాల్పుల్లో బుల్లెట్ల గాయాలు వల్ల ఒక జవాన గాయపడ్డారు. సీఎం బీరేన్ సింగ్ ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నారు. ఆయన ఇంకా ఇంఫాల్‌కు చేరుకోవాల్సిఉన్నది. జిరిబమ్‌కు ఆయన వెళ్లనున్నారు. శనివారం రోజున మిలిటెంట్లు రెండు పోలీసు ఔట్‌పోస్టులు,ఓ ఫారెస్ట్ బీట్ ఆఫీసు,70 ఇండ్లకు నిప్పు పెట్టారు.

## కేంద్ర మంత్రి పదవిని వదిలివేస్తా...



న్యూఢిల్లీ,ప్రధాని మోడీ 3.0 ప్రభుత్వంలో కేరళకు చెందిన ఏకైక బీజేపీ ఎంపీ సురేశ్ గోపీ కూడా ఉన్నారు. అయితే ఇప్పుడు ఆయన ఆ పదవి నుంచి తప్పుకోనున్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఓ ఛానెల్‌తో మాట్లాడిన ఆయన త్వరలోనే ఆ పదవి నుంచి రిలీవ్ అవుతారని భావిస్తున్నట్లు చెప్పారు. తాను మంత్రి పదవి అడగలేదని సురేష్ గోపి అన్నారు. మంత్రి పదవిని వదులుకోవడానికి గల కారణాన్ని సురేష్ గోపి వివరిస్తూ.. 'నేను చాలా సినిమాలకు సైన్ చేశానని, వాటిని చేయాల్సిన బాధ్యత తనపై ఉందని చెప్పారు.. సినిమా షూటింగ్‌లతో బిజీగా ఉండే తాను మంత్రి పదవికి న్యాయ చేయలేనని నిరాశ వ్యక్తం చేశారు.. అయితే త్రిసూర్ ఎంపీగా కేరళ ప్రజలకు సేవ చేస్తానని చెప్పారు.. త్రిసూర్ ప్రజల కోసం పనిచేస్తానని చెప్పాడు. అక్కడి ప్రజలతో వారికి ఎలాంటి ఇబ్బంది లేదు.

### కేరళలో తొలిసారి కమల వికాసం..

2024 లోక్‌సభ ఎన్నికల్లో కేరళలో బీజేపీ తొలిసారిగా ఖాతా తెరిచింది. సురేష్ గోపి త్రిసూర్ నుండి బిజెపి టిక్కెట్‌పై పోటీ చేసి విజయం సాధించి చరిత్రలో తన పేరును లిఖించుకున్నారు. ఈ స్థానంలో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) పోటీ చేసిన వీఎస్ సునీల్ కుమార్ 74,686 ఓట్ల తేడాతో సురేష్ గోపీ చేతిలో ఓడిపోయారు. లోక్‌సభ ఎంపీగా ఎన్నికయ్యే ముందు సురేష్ గోపీ 2022 వరకు రాజ్యసభ ఎంపీగా కూడా ఉన్నారు. ఆయన రాజ్యసభకు నామినేట్ అయ్యారు. సురేష్ గోపి సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో సుపరిచితుడు%ా% చాలా పెద్ద చిత్రాలలో కనిపించాడు. ఇది కాకుండా, అతను అనేక టీవీ షోలకు హోస్ట్‌గా కూడా ఉన్నాడు.

## కిసాన్ నిధి విడుదల చేస్తూ ఫైల్‌పై తొలి సంతకం

న్యూఢిల్లీ, ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీమూడోసారి బాధ్యతలు స్వీకరించారు (బాధ్యతలు స్వీకరించారు). ఢిల్లీలోని సెంట్రల్ సెక్రటేరియట్ సౌత్ బ్లాక్‌లోని పీఎంవోలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీఎం కిసాన్ నిధి 17వ విడత నిధులు విడుదల చేస్తూ ఫైల్‌పై తొలి సంతకం చేశారు. దీనివల్ల 9.3 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. దాదాపు రూ.20 వేల కోట్ల ఆర్థిక సాయం అందనుంది.బాధ్యతలు స్వీకరించిన అనంతరం మోదీ మాట్లాడుతూ.. రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందుకే రైతు సంక్షేమానికి సంబంధించిన ఫైల్‌పైనే తొలి సంతకం పేర్కొంది. రైతుల కోసం, వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం మున్ముందు మరిన్ని చర్యలు తీసుకోవలసిన అవసరం లేదు.కాగా, ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి ఎన్నికైన విషయం తెలిసిందే. ఆదివారం రాత్రి రాష్ట్రపతి భవన్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రమాణస్వీకారం చేశారు. మోదీ సహా 72 మందితో కేంద్ర క్యాబినెట్ కూడా ఏర్పాటైంది. ప్రధాని, మంత్రులతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణస్వీకారం చేశారు. 30 మందికి క్యాబినెట్ మంత్రులకు అవకాశం లభించింది. మరో ఐదుగురిని స్వతంత్ర హోదాతో సహాయ మంత్రులుగా, 36 మందిని సహాయ మంత్రులుగా మంత్రివర్గంలోకి తీసుకున్నారు.

### మోదీ 3.0 కేబినెట్ తొలి సమావేశం..



మోదీ 3.0 కేబినెట్ ఇవాళ తొలిసారి సమావేశం. సాయంత్రం 5 గంటలకు ఢిల్లీలోని లోక్‌కల్యాణ్ మార్గ్‌లోని ప్రధాని నివాసంలో కేబినెట్ మంత్రుల సమావేశం కాబోతున్నారు. ఈ సమావేశంలో ప్రధాన ఆవాస్ యోజన గ్రామీణ మంత్రి (ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన-గ్రామిన్) కింద 2 కోట్ల అదనపు గృహాలను ఆమోదించే (అప్రోవ్ మరిన్ని రూరల్ ఇళ్ళు) అవకాశం ఉన్నట్లు తెలిసింది. అదనంగా ఈ పథకం కింద లబ్ధిదారులకు అందించే సాయాన్ని దాదాపు 50 శాతం పెంచే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు సోమవారం వెల్లడించాయి.

## మంత్రి పదవులపై జోరుగా చర్చలు

అమరావతి,జూన్10: ఓవైపు చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి చురుకుగా ఏర్పాట్లు... మరోవైపు మంత్రులుగా ఎవరెవరు ఎంతమంది అన్న చర్చ సాగుతోంది. అలాగే పవన్ కళ్యాణ్ కేబినేట్‌లో చేరితో ఆయన ప్రాధాన్యం ఎలా ఉండబోతుందన్న చర్చ కూడా సాగుతోంది. ఆయనకు ఉపముఖ్యమంత్రితో పాటు, హోంశాఖను కేటాయించి నంబర్ టూ స్థానం కల్పిస్తారన్న ప్రచారం సాగుతోంది. ఏపీలో టిడిపి కూటమి 164 అసెంబ్లీ స్థానాల్లో చారిత్రాత్మక విజయం సాధించిన క్రమంలో ఈ నెల 12న టీడీపీ అధినేత చంద్రబాబు సీఎంగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆయనతో పాటు కొందరు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. అనంతరం మంత్రులకు కేటాయించే శాఖలపైనా ఆయన దృష్టి పెట్టనున్నారు. ప్రమాణస్వీకారానికి ముందే దీనిపై ఓ నిర్ణయానికి రావాలని ఆయన అనుకుంటున్నట్లు తెలుస్తోంది. కాగా, కూటమిలో భాగంగా జనసేన పోటీల చేసిన 21 అసెంబ్లీ స్థానాల్లోనూ ఘన విజయం సాధించింది. ఈ క్రమంలో మంత్రివర్గంలోకి పవన్ వెళ్తారా? లేక ఆ పార్టీ ఎమ్మెల్యేలకు అవకాశం ఇస్తారా. అనేది ఆసక్తికరంగా మారింది.అయితే, జనసేనాని పవన్ కల్యాణ్ మంత్రి వర్గంలోకి వెళ్లేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నారని.. ఆయన ఏపీ ఉప ముఖ్యమంత్రి పదవి తీసుకునేందుకు సముఖంగా ఉన్నారని వార్తలు వస్తున్నాయి. మంత్రివర్గంలో చేరితేనే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే అవకాశం ఉంటుందని ఆయన భావిస్తున్నారు. పవన్ కల్యాణ్ ప్రభుత్వంలో చేరేందుకు సుముఖంగా ఉన్నారని జనసేన నేతలు కూడా అంగీకరిస్తున్నారు.

చంద్రబాబుతో పాటే పవన్ కళ్యాన్ ప్రమాణం ఉంటుందని అంటున్నారు. ఈ క్రమంలో జనగసేన ప్రాధాన్యం ఉంటుందని చంద్రబాబు కూడా పరోక్షంగా చెబుతూనే ఉన్నారు. పవన్ చేసిన పోరాటాన్ని అభినందిస్తున్నారు. మరోవైపు 12న ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు సాగుతున్నాయి. ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలోని కేసరపల్లి ఐటీ పార్క్ వద్ద అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 12న ఉదయం 11.27 గంటలకు చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు నేతృత్వంలోని వేదిక ఏర్పాట్లు జరుగుతున్నాయి. గన్నవరం విమానాశ్రయం ప్రధాన గేట్ నుంచి 800 మీటర్ల దూరంలో సభా ప్రాంగణం ఉంటుంది. ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు, ప్రముఖుల రాకకు అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ ప్రాంతాల నుంచి వేదిక వద్దకు చేరుకోడానికి ప్రత్యేకంగా రహదారులను సిద్ధం చేస్తున్నారు. చంద్రబాబు ప్రమాణ స్వీకార ప్రాంగణాన్ని 14 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాన వేదికతో పాటు వీఐపీ, వీవీఐపీ, మరో మూడు గ్యాలరీలను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారు. వాహనాల పార్కింగ్ కోసం సైతం ఏర్పాట్లు చేస్తున్నారు. వీవీఐపీ వాహనాల పార్కింగ్‌కు కేసరపల్లి గ్రామంలోని పెట్రోల్ బంక్ వెనుక స్థలం కేటాయించారు. సావరగూడెం రోడ్డులోని ఎస్ఎల్‌వీ, వీఎన్‌పురం కాలనీ



మార్గంలోని ఎలైట్ విస్టా లే ఔట్, ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాల ఆవరణ, ఆర్టీవో కార్యాలయ ప్రాంగణం, మేధా టవర్స్‌లో మొత్తం ఐదు చోట్ల పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేశారు. ప్రమాణ స్వీకార సమయంలో వర్షం కురిసినా ఎలాంటి ఆటంకం లేకుండా వేదిక, సభా ప్రాంగణంలో ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 2.5 ఎకరాల్లో ప్రధాన వేదిక, వీఐపీ గ్యాలరీ ఏర్పాటు పనులు శరవేగంగా సాగుతున్నాయి. మిగిలిన 11.5 ఎకరాల్లో నేతలు, ప్రజలకు నాలుగు గ్యాలరీలను ఏర్పాటు చేస్తున్నారు. వర్షం కురిసినా ఇబ్బంది లేకుండా అల్యూమినియంతో కూడిన పటిష్ఠమైన షెడ్లను వేస్తున్నారు. సభా ప్రాంగణం వెలుపల పలు చోట్ల భారీ ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేస్తున్నారు. సభ జరిగే సమయంలో నిరంతరాయంగా విద్యుత్తు సరఫరాకు చర్యలు చేపట్టారు. ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఐఏఎస్‌లు హరిజవహర్‌లాల్, బాబు వీరపాండ్యన్, కన్నబాబు, హరికిరణ్‌లను ప్రత్యేక అధికారులుగా నియమించారు. ప్రముఖుల భద్రత, వేదిక, బారికేడింగ్, బ్లాక్‌ల విభజన, పారిశుద్ధ్యం ఏర్పాట్లు, అతిథులకు వసతుల కల్పనలో ఎలాంటి లోటు లేకుండా చూడాలని సీఎస్ నీరభ్‌కుమార్ ప్రసాద్ అధికారులకు సూచించారు. పార్కింగ్ స్థలాలు, ప్రధాన సభకు చేరుకునేందుకు వీలుగా అప్రోచ్ రహదారులను పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు. వైద్య శిబిరాలు, తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లను పెద్దసంఖ్యలో అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొనే వారికి నియోజకవర్గాల వారీగా వీవీఐపీ, వీఐపీ పాస్‌లను సిద్ధం చేస్తున్నామని టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తెలిపారు. నరేంద్రమోదీ, పలు రాష్ట్రాలముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు రానున్న నేపథ్యంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఇందు కోసం విజయవాడ నగరంలోని పెద్ద హోటళ్లలోని గదులన్నింటినీ బుక్ చేసినట్లు చెప్పారు. ఈ నెల 11, 12 తేదీల కోసం ముందుగానే రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో గదులను బుక్ చేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి దాదాపు 10 వేల మంది పోలీసులను బందోబస్తు కోసం వినియోగిస్తున్నారు. ఉండవల్లి కరకట్ట వద్ద ఉన్న చంద్రబాబు నివాసం నుంచి గన్నవరంలోని వేదిక వరకూ 22 కిలోమీటర్ల పరిధిలో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే మంత్రులు ఎవరెవరన్నది ఇంకా చర్చల దశలోనే ఉంది.

## పంచాయతీల్లో పైసల్లేవ్.. పడకేసిన పాలన..




వాజేడు, జూన్ 10 : గ్రామపంచాయతీల్లో పైసలు లేక పాలన పడకేసింది. నిధులు మంజూరు కాకపోవడంతో ఎక్కడ పనులు అక్కడే అన్న చందంగా మారింది. రాష్ట్ర నిధులు 25నెలలుగా ఆగిపోవడం, కేంద్రం నిధులు ఐదు నెలల నుండి మంజూరు కాకపోవడంతో సిబ్బందికి కూడా జీతం ఇవ్వలేని పరిస్థితి పంచాయతీలో ఏర్పడింది. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం గిరిజన తండాలను పంచాయతీలుగా గుర్తించారు. ములుగు జిల్లాలో 174 పంచాయతీలు ఉన్నాయి. వాజేడు మండలంలో 17 పంచాయతీలు ఉన్నాయి.పంచాయతీలో గత ఐదు నెలలుగా నిధులు లేకపోవడంతో ఎక్కడ పనులు అక్కడే తిష్ట వేశాయి. కనీస పారిశుద్ధ్య పనులు చేపట్టడానికి కూడా పైసలు లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీ సిబ్బందికి కూడా జీతం ఇవ్వలేని పరిస్థితి గ్రామపంచాయతీల్లో ఏర్పడడంతో పంచాయతీ పాలన పడకేసి దర్శనమిస్తుంది. పరిపాలన సౌలభ్యం కోసం గిరిజన తండాలను పంచాయతీలుగా గుర్తించినా నిధుల్లేక పంచాయతీల్లో పాలన మూలన పడుతుంది.

### సిబ్బందికి జీతమెల్లక ఇబ్బంది :

గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి గత ఐదు నెలలుగా జీతాలు లేక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీలకు కనీస నిధులు కూడా మంజూరు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలో పారిశుద్ధ్య కార్మికులు పంచాయతీలో పనిచేయడానికి వెనకాడుతున్నారు. పంచాయతీలో చెత్త ఎత్తడానికి ట్రాక్టర్లకు డీజిల్ కొట్టించడానికి కూడా డబ్బులు లేని పరిస్థితి ఏర్పడిందంటే పంచాయతీల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవాలి. ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టి పంచాయతీలకు నిధులు మంజూరు చేసి పంచాయతీ పాలన గాడిలో పెట్టాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

## షర్మిలపై ఆరోపణలు నిజమేనా?

అమరావతి,ఏపీలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏంటి? ఆ పార్టీ వల్ల ఎవరికి నష్టం జరిగింది? అంటే కచ్చితంగా వైసీపీకేనని ఎవరైనా చెబుతారు. అయితే జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలపడటం, ఏపీలో కూడా ఉనికి చాటుకునే ప్రయత్నం చేయడం, వైసీపీకి దారుణమైన పరాజయం ఎదురు కావడంతో.. కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వచ్చినట్లు కనిపిస్తున్నాయి. అయితే వైసీపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉంది. టిడిపి జగన్‌కు ఎన్ని రకాల ఇబ్బందులు పెట్టాలో అన్ని రకాలుగా పెడుతుంది. అందుకే జగన్ వెంట ఇష్టం లేక నడిచిన సీనియర్లు కొందరు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉంది. అదే జరిగితే షర్మిల నాయకత్వం బలపడుతుంది. షర్మిలకు కాంగ్రెస్ పార్టీ మరింత ప్రోత్సాహం అందిస్తుంది.అయితే ఎన్నికల అనంతరం షర్మిలపై సొంత పార్టీ నేతలు సంచలన ఆరోపణలు చేస్తున్నారు. పార్టీ ఫండింగ్ వందల కోట్ల రూపాయలు ఆమె నొక్కేశారని.. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ తో పాటు మరికొందరు ఆరోపణలు చేస్తున్నారు. వీటి వెనుక రాజకీయ కారణాలున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా వైసీపీ పాత్ర కనిపిస్తుంది. అసలు కాంగ్రెస్ పార్టీకి వందల కోట్లు వచ్చే పరిస్థితి ఉందా? ఆ పార్టీ ఆర్థికంగా ఇబ్బందులు పడుతోంది. గత పది సంవత్సరాలుగా అధికారానికి దూరంగా ఉండటంతో.. పార్టీ ఫండ్ ఇచ్చుకునే స్థితిలో లేదు. కానీ షర్మిలపై ఉద్దేశపూర్వకంగానే ఆరోపణలు ఉన్నాయి. ఒకవేళ పార్టీ ఫండ్ ఇచ్చి ఉండి.. షర్మిల అభ్యర్థులకు ఇవ్వకుంటే హాయ్ కమాండ్ కలుగజేసుకునేది. కానీ కాంగ్రెస్ నుంచి ఎటువంటి స్పందన లేదు. కాబట్టి ఇది నిజమైన ఆరోపణలు కావని.కచ్చితంగా షర్మిలపై ఉన్న ఆరోపణలు వెనుక వైసిపి ఉందన్నది ఒక



అనుమానం. చాలామంది నాయకులకు ప్రత్యామ్నాయం లేక వైసీపీలో కొనసాగుతున్నారు. ఇప్పుడు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలపడుతోంది. మరో ఐదేళ్లలో అధికారానికి దగ్గరగా రావడం ఖాయం. అందుకే నాయకులంతా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు మొగ్గు చూపుతారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. పొరుగున కర్ణాటకలో సైతం అదే పార్టీ అధికారంలో కొనసాగుతోంది. ఈ రెండు చోట్ల వైసీపీ నేతలకు వ్యాపారాలు, స్థిర ఆస్తులు ఉన్నాయి. వాటిని కాపాడుకోవడానికి కాంగ్రెస్ పార్టీ మద్దతు అవసరం. జాతీయ స్థాయిలో పార్టీ బలపడుతున్న దృష్ట్యా ఏపీలో కూడా విస్తరించే ఛాన్స్ పెరిగింది. అందుకే మరో ఆరు నెలల్లో వైసిపి నాయకులు కాంగ్రెస్ పార్టీ పట్టడం ఖాయమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దానిని అడ్డుకట్ట వేయాలంటే షర్మిలపై తీవ్ర ఆరోపణలు చేయడం ఉత్తమమని వైసిపి ఒక నిర్ణయానికి వచ్చినట్లు. అందులో భాగంగానే షర్మిలపై పార్టీ ఫండింగ్ ఆరోపణలు ఉన్నాయి.

## వైసీపీకి నెల్లూరు మేయర్ రాజీనామా...



నెల్లూరు: వైసీపీకి షాక్ తగిలింది. నెల్లూరు మేయర్ స్రవంతి, ఆమె భర్త జయవర్ధన్ వైసీపీకి రాజీనామా చేశారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వెంట నడుస్తామని వారు వెల్లడించారు. శ్రీధర్ రెడ్డి వల్లే మేయర్ పదవి వచ్చిందని, అధికార పార్టీ బెదిరింపుల వల్లే అప్పుడు పార్టీని వీడామని వారు తెలిపారు.నెల్లూరు మేయర్ స్రవంతి మాట్లాడుతూ.. వైసీపీకి రాజీనామా చేస్తున్నానని ఆమె చెప్పారు. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకున్నా తనకు కార్పొరేటర్ టికెట్‌ను శ్రీధర్ రెడ్డి ఇచ్చారన్నారు. అంతేకాకుండా మేయర్‌ను చేశారన్నారు. మాలాంటి ఎందరో కార్యకర్తలకు రాజకీయ అవకాశాలు కల్పించారని.. రాజకీయాల్లో తనకు ధైర్యాన్ని ఇచ్చారన్నారు. శ్రీధర్ రెడ్డి వైసీపీని వీడినప్పుడు కూడా ఆయనతోనే ఉంటానని స్పష్టం చేశామన్నారు. అప్పట్లో అధికార పార్టీ నేతల ఒత్తిళ్లతో వైసీపీలోకి వెళ్ళాల్సి వచ్చిందన్నారు.శ్రీధర్ రెడ్డిపై విమర్శలు చేయాలని అక్కడి నాయకులు ఒత్తిడి తెచ్చారన్నారు. శ్రీధర్ రెడ్డి ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. మా తప్పులను శ్రీధర్ రెడ్డి మన్నించి మమ్ములను అక్కున చేర్చుకోవాలని కోరుకుంటున్నామన్నారు. నెల్లూరు కార్పొరేషన్‌లో ఫోర్జరీ ఆరోపణల విచారణ చేయిస్తామన్నారు. తన భర్త జయవర్ధన్‌కు పాత్ర ఉందని ప్రచారం చేయడం సరికాదని.. విచారణలో వాస్తవాలు వెలుగులోకి వస్తాయని మేయర్ స్రవంతి పేర్కొన్నారు.

## బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాల్వియాపై లైంగిక వేధింపుల ఆరోపణలు




న్యూఢిల్లీ, బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాల్వియాపై కాంగ్రెస్ నేత సుప్రియా శ్రీనటె సంచలన ఆరోపణలు చేశారు. మాల్వియా మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని, ఈ విషయాన్ని ఆరెస్సెస్ సభ్యులు శంతను సిన్హా వెల్లడించారని పేర్కొన్నారు.అమిత్ మాల్వియా కేవలం ఫైవ్ స్టార్ హోటల్స్‌లోనే కాకుండా పశ్చిమ బెంగాల్‌లోని బీజేపీ కార్యాలయాలనే మహిళలపై వేధింపులకు వేదికగా వాడుకున్నారని ఆమె ఆరోపించారు. మహిళలకు న్యాయం చేయాలని తాము కాషాయ పార్టీని కోరుతున్నామని అన్నారు.ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాన స్వీకారం చేసి 24 గంటలు గడవకముందే బీజేపీకి చెందిన ప్రముఖ నేత, ఐటీ సెల్ చీఫ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చాయని అన్నారు. అమిత్ మాల్వియాను తక్షణమే ఆ పదవి నుంచి తొలగించాలని సుప్రియా శ్రీనటె డిమాండ్ చేశారు. ఆయన పదవిలో కొనసాగితే స్వతంత్ర విచారణ సాధ్యం కాదని అన్నారు. మాల్వియాను పదవి నుంచి తొలగించనంతవరకూ బాధితులకు న్యాయం జరగదని ఆమె పేర్కొన్నారు.

# మానిటరీ పాలసీ ఇదే..

న్యూఢిల్లీ,మానిటరీ పాలసీ కమిటీ మీటింగ్ ముగింపు నేపథ్యంలో వడ్డీ రేట్లపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంత దాస్ కీలక ప్రకటన చేశారు. కీలక వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచుతున్నట్టు వెల్లడించారు. మానిటరీ పాలసీ కమిటీ మీటింగ్ లో ఆరుగురు సభ్యులు ఉంటారు. ఈసారి కూడా వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచాలని ఆరుగురులో నలుగురు ఓటు వేశారని ఆర్బీఐ గవర్నర్ స్పష్టం చేశారు. ఫలితంగా వరుసగా 8వసారి రెపో రేటును 6.5 శాతంగా ఉంచింది ఆర్బీఐ. 2023 ఏప్రిల్ నుంచి రెపో రేటును ఆర్‌బీఐ యథాతథంగా కొనసాగిస్తూ వస్తోంది.

అసలేంటీ రెపో రేటు..

రిజర్వ్ బ్యాంక్ దేశంలోని బ్యాంక్లకు డబ్బులను అప్పుగా ఇస్తుంది. ఆ అప్పుపై వడ్డీని వసూలు చేస్తుంది. దానినే రెపో రేట్ అంటారు. రెపో రేట్ పెరిగితే.. అధిక వడ్డీ చెల్లించాల్సి వస్తుంది కాబట్టి బ్యాంక్లకు కష్టమవుతుంది. అందుకే బ్యాంక్లు కూడా వివిధ లోన్లపై వడ్డీని పెంచుతాయి. ఇది కస్టమర్లను ప్రభావితం చేస్తుంది. రెపో రేటు తగ్గితే.. ఆర్బీఐకి బ్యాంక్లు ఇచ్చే వడ్డీ కూడా తగ్గుతుంది. తద్వారా ప్రజలకు బ్యాంకులు ఇచ్చే రుణాలపై వడ్డీ రేట్లు దిగొస్తాయి. ఇక రెపో రెట్లు మారకపోవడంతో ప్రస్తుతం దేశంలో ఉన్న వివిధ లోన్లపై వడ్డీ రేట్లు కూడా పెద్దగా మారే అవకాశం లేదు.

ఆర్‌బీఐ మానటరీ పాలసీ నిర్ణయాలివే..

- ద్రవ్యోల్బణం, వృద్ధి మధ్య మంచి సమతుల్యత కొనసాగుతోందని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. ద్రవ్యోల్బణాన్ని 4 శాతం వద్ద ఉంచడానికి ఆర్‌బీఐ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అయితే ఆహార ద్రవ్యోల్బణం పెరుగుతుండడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.
- నైరుతి రుతుపవనాలు ఖరీఫ్ సీజన్లో పంటల ఉత్పత్తిని పెంచుతాయని ఆశిస్తున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే దీని వల్ల రిజర్వాయర్లలో నీటి నిల్వలు పెరుగుతాయని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.
- రిటైల్ ద్రవ్యోల్బణం 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 4.9 శాతం, రెండో త్రైమాసికంలో 3.8 శాతం, మూడో త్రైమాసికంలో 4.6 శాతం, నాల్గో త్రైమాసికంలో 4.5 శాతం ఉండొచ్చని ఆర్బీఐ అంచనా వేసింది.
-అనుకున్నట్లుగా సకాలంలో మంచి వర్షాలు పడితే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4.5 శాతం ఉండవచ్చు. ఒకవేళ ఇలా జరగకపోతే ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉందని ఆర్‌బీఐ గవర్నర్ పేర్కొన్నారు.
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రిటైల్ ద్రవ్యోల్బణంలో కొంత మేరకు దిద్దుబాటు జరగవచ్చని శక్తికాంత దాస్ అన్నారు.
- ప్రపంచ రెమిటెన్స్‌ల్లో 15.2 శాతం వాటాతో ఇండియా అతిపెద్ద రిసీవింగ్ (స్వీకరించే) దేశంగా కొనసాగుతోందని శక్తికాంత దాస్ తెలిపారు.

ఇండియన్ రూపాయి సాపేక్ష స్థిరత్వంతో కొనసాగుతోంది. ఇది మన దేశ బలమైన, స్థితిస్థాపక ఆర్థిక మూలాలకు నిదర్శనంగా ఉందని శక్తికాంత దాస్ పేర్కొన్నారు.

- "వినియోగదారుల రక్షణకే ఆర్‌బీఐ ప్రథమ ప్రాధాన్యత ఇస్తుంది. అయితే కొన్ని సంస్థలు ఇప్పటికీ సరైన పారదర్శక విధానాలు పాటించకుండా కొన్ని రకాల రుసుములు వసూలు చేస్తున్నాయి. వీటిపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. అలాగే అసురక్షిత రుణాలు, అడ్వాన్స్‌లను ఇవ్వడానికి చర్యలు తీసుకుంటాం" అని శక్తికాంత దాస్ పేర్కొన్నారు
-ఎఫ్‌వై 2024 వార్షిక ఆర్థిక ఫలితాలు మన దేశ బ్యాంకింగ్ వ్యవస్థ పటిష్టంగా, స్థితిస్థాపకంగా ఉన్నాయని సూచిస్తున్నాయని ఆర్‌బీఐ పేర్కొంది.
-2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అత్యవసర రిస్క్ బఫర్ (నిల్వలను) 0.5 శాతం పెంచడం వల్ల ఆర్‌బీఐ బ్యాలెన్స్ షీట్ మరింత మెరుగుపడుతుందని శక్తికాంత దాస్ అన్నారు.
- 2024 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికం నాటికి కరెంట్ ఖాతా లోటును మోడరేట్ అవుతుందని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు.
- 2024 ఆర్థిక సంవత్సరంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు బలంగా ఉన్నప్పటికీ, నికర విదేశీ పెట్టుబడులు కాస్త మితంగానే ఉన్నాయి.

స్టాక్ మార్కెట్లకు జోష్..

వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచినప్పటికీ జీడీపీ వృద్ధి అంచనాలను ఆర్బీఐ పెంచడంతో స్టాక్ మార్కెట్లకు జోష్ లభించింది. శక్తికాంత దాస్ ప్రకటనతో శుక్రవారం ట్రేడింగ్ సెషన్లో దేశీయ సూచీలు లాభాల్లో కొనసాగుతున్నాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 728 పాయింట్లు పెరిగి 75,802 వద్ద ట్రేడ్ అవుతోంది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 225 పాయింట్ల లాభంతో 23,046 వద్ద కొనసాగుతోంది.

# న్యాయ సాయం ఆఫర్

చండీగఢ్: బిజెపి ఎంపీ కంగనా రనౌత్ చెంప పగులగొట్టిన సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ కుల్వీందర్ కౌర్ కు న్యాయ సహాయం (లీగల్ అసిస్టెంట్ సపోర్ట్) లభిస్తోంది. ఆమెకు అనేక మంది, సంస్థల నుంచి ఆర్థిక, న్యాయ సహాయం ఆఫర్లు అందాయి. ఆమెను అరెస్టు చేసినా, ఉద్యోగం నుంచి డిస్మిస్ చేసినా అవసరమైతే అనేక మంది ఆఫర్లు ఇస్తున్నారు.మొహీందర్ కౌర్ అనే 82 ఏళ్ల రైతు సంఘం కార్యకర్త ఇదివరలో కంగనా రనౌత్ పై పరువు నష్టం దావా వేసింది. ఆమె కూడా ఇప్పుడు కుల్వీందర్ కౌర్ కు సాయపడేందుకు ముందుకు వచ్చింది. "కంగనాకు ఎవరితో ఎలా మాట్లాడాలో సరిగా తెలియదు. ఎంపీగా ఎన్నికైన ఆమె పొలైట్ గా ఉండాలి. కానీ ఆమె పంజాబీలను తీవ్రవాదులుగా ముద్ర వేసే ప్రయత్నం చేసింది. పంజాబీలను హీనపరుస్తూ మాట్లాడింది" అని ఆ పెద్దావిడ టైమ్స్ ఆఫ్ ఇండియా దినపత్రికకు అందించింది.రైతుల నిరసన విషయంలో కంగనా రనౌత్ కు కుల్వీందర్ కౌర్ కు మధ్య అభిప్రాయ భేదాలు చోటుచేసుకోవడమే కాక చేయిచేసుకునే స్థాయికి వెళ్లింది. అయితే మొహాలీ పోలీసులు ఐపిసి 323, 341 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇవి రెండూ బెయలబుల్ నేరాలే. ఇప్పటి వరకైతే ఎలాంటి అరెస్టు జరగలేదు. కానీ సిఐఎస్ ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదైంది.ఎస్కెఎం(రాజకీయేతర) నాయకుడు జగ్జిత్ సింగ్ దల్లేవాల్, కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ ప్రధాన కార్యదర్శి సర్వన్ సింగ్ పంధే పంజాబ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి) గౌరవ్ యాదవ్ ను శుక్రవారం కలిసి దర్యాప్తు సక్రమంగా నిర్వహించాలని చెప్పారు. 'కుల్వీందర్ కౌర్ కు ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాలని కోరడమే కాక, దర్యాప్తు నిష్పక్షపాతంగా జరపాలని కోరాము' అని దల్లేవాల్ అన్నారు.'ఇదివరలో కంగనా రనౌత్ ఢిల్లీలో నిరసన తెలిపిన రైతుల గురించి తప్పుగా మాట్లాడింది. వారందరికీ రూ. 100, రూ.200 ఇచ్చి ఢిల్లీకి తెచ్చారని అన్నది. నిరసనకారులలో నా తల్లి కూడా ఉంది" అని కుల్వీందర్ కౌర్ తన వివరణ ఇచ్చింది."నా చెల్లెలు కుల్వీందర్ కౌర్ 15 ఏళ్లుగా కేరళ, చెన్నై, అమృత్ సర్ వంటి ప్రాంతాల్లో పనిచేసింది. మేము కుటుంబంలో ఆరుగురు." అని కుల్వీందర్ సోదరుడు షేర్ సింగ్ మహివాల్ అన్నారు. 'ఒకవేళ కుల్వీందర్ కౌర్ నటి కంగనా చెంప పగుల కొట్టినట్టయితే రుజువుగా వీడియో ఉండాలి కదా' అని ఆమె సోదరుడు ప్రశ్నించాడు. 'కంగనా రనౌత్ ఏదో వాగి రెచ్చగొట్టి ఉండకపోతే నా కూతురు ఎందుకు కొడుతుంది' అని కుల్వీందర్ కౌర్ తల్లి వీర్ కౌర్ ప్రశ్నించింది.గత ట్రాక్ రికార్డు ప్రకారం కంగనా రనౌత్ ఏదో అని తెలుస్తోంది. చర్య తీసుకోవాల్సి వస్తే కంగనా మీదే చర్య కూడా దల్లేవాల్ డిమాండ్ చేశారు.

# 3 రాష్ట్రాలు.. 3 పరాజయాలు

హైదరాబాద్: పాలితులతో పాలకులు ఎంతగా మమేకమైతే అంతగా ఆదరణ ఉంటుంది. అధికారంలో ఉన్నా లేకున్నా ప్ర జలు అలాంటి పాలకులను గుండెల్లో చిరకాలం చిరస్మరణీయంగా ఉం చుకుంటారు. చరిత్ర పుటల్లో కూడా వారి పేరు చెక్కుచెదరకుండా ఉం టుంది. కానీ పాలకులు, పాలితులకు దూరమైతే ఎలా ఉంటుందో, పా లకులకు పాలితులకు మధ్య అధికారులు సైంధవుల్లా రాజ్యాంగేతర శ క్తుల్లా మారి అధికారం చెలాయిస్తే ఎలా ఉంటుందో ఇటీవల మూడు ప్రభుత్వాల పతనాలు నిరూపించాయి. తాజాగా, ఆంధ్రప్రదేశ్‌లో అధికారం కోల్పోయిన వైఎస్ఆర్‌సిపి అధినేత జగన్ రెడ్డి వెనుక అధికారులు కీలక పాత్ర పోషించారని, వారు సిఎంఒ రాజ్యాంగ రాజ్యాంగ శక్తులుగా మారి మంత్రులు, ఎంఎల్‌ఎలకు, ప్రజలకు సిఎంను దూరం చేశారని, దాని ఫలితమే జగన్ ఓటమి అంటూ ఆ పార్టీకి చెందిన మాజీ ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా సంచలనంగా వ్యవహరించారు.సిఎం జగన్ మోహన్ రెడ్డికి ప్రజాక్షేత్రంలో ఏం జరుగుతుందో, ప్రజల నిజ సమస్యలేమిటో తెలియకుండా సిఎంఒలో ఐఎస్ అధికారి ధనుంజయరెడ్డి అడ్డుగోడలు సృష్టించారని రాజా సంచలనంగాబాంబు పేల్చారు. సిఎంఒలో అదనపు కార్యదర్శిగా పని చేసిన కె. ధనుంజయ రెడ్డి సిఎంకు, ప్రజలకు మధ్య పాతాళమంతా అగాథం సృష్టించారని, దీనితో జగన్ మోహన్ రెడ్డి అవమానకరమైన ఓటమిని చవిచూశారని దీనికి ఆ అధికారే కారణమని కూడా రాజా నిందించారు. సీనియర్ ఐఎస్ అధికారి ధనుంజయ రెడ్డి సమైక్య రాష్ట్రంలో నాటి సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో కీలక అధికారిగా ఎన్నో శాఖల్లో సమర్థుడైన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. నిజానికి ఆయన సర్పంచ్ స్థాయి నుంచి ఐఎస్‌గా ఎదిగి ఆ తర్వాత పాలకులకు విశ్వసనీయ అధికారిగా జగన్ పాలనలో సిఎంఒ అదనపు కార్యదర్శిగా పని చేసి చివరి సమయంలో విమర్శల పాలు కావాల్సి వచ్చింది.రాజా చేసిన వ్యాఖ్యలు ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా ఆ రాష్ట్రంతో పాటు ఒడిశాలో అధికారం కోల్పోయిన నవీన్ పట్నాయక్, ఐదు నెలల క్రితం సిఎం పదవిని చేజార్చుకున్న కెసిఆర్ సిఎంఒ కార్యాలయానికి కూడా ఈ మూడు రాష్ట్రాల అధికార, అనధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అధికారంలో ఉన్నప్పుడు సిఎంఒ కార్యాలయాలు బ్యూరోక్రాట్ల పాలనకు నిలయంగా మారకూడదు. అవి ప్రజలకు, వారి తరపున ఎల్‌లుగా ఉన్న మంత్రులు, ఎంఎలు, ఎంపిలకు మధ్య వారధిలా ఉండాలి. ఈ అధికారులు సిఎంఒకు కళ్ళు, చెవులుగా ఉండడమే కాకుండా ప్రజలతో నిత్యం ప్రజాప్రతినిధులకు కూడా అందుబాటులో ఉండాలి, వారికి సిఎంను కూడా అందుబాటులో ఉంచాలి. అప్పుడే ప్రజాక్షేత్రంలో అసలు సమస్యలు, పాలనలో మంచి చెడులు అధినేత దృష్టికి వస్తాయి.తప్పులుంటే సరిదిద్దుకునే అవకాశం ఏర్పడుతుంది. కానీ ఈ అధికారులు సూపర్ పవర్‌లుగా మారి ప్రజా ప్రతినిధులకు కూడా అధినేతలను కలిసే అవకాశం కల్పించడంతో సిఎంలు అధికారం కోల్పోవలసి వస్తుందని రాజా వ్యాఖ్యలను సమర్థిస్తున్న ప్రజాప్రతినిధులు, కొందరు రిటైర్డ్ అధికారులు అంటున్నారు. ఒడిశాలో 24 ఏళ్ళుగా ఏకఛత్రాధిపత్యంగా పాలన సాగించిన నవీన్ పట్నాయక్ పదవీచ్యుతుడు కావడానికి కూడా అక్కడ ప్రైవేట్ సెక్రటరీగా పని చేసిన వికె పాండ్యన్ కారణమని రాజకీయ, అధికార వర్గాల్లో కాకుండా దేశ వ్యాప్తంగా ప్రచారం జరుగుతోంది. వికె పాండ్యన్ గడిచిన కొన్ని సంవత్సరాలుగా సూపర్ సిఎంగా వ్యవహరించారని,



పరిపాలనలో సిఎంకు, ప్రజాప్రతినిధులకు మధ్య గ్యాప్‌ను పెంచారని ప్రస్తుతం విజయ దుందుభి మోగించిన బిజెపి ఇతర పార్టీల ఎన్నికల్లో ఇదే ప్రధాన ప్రచారాన్ని అస్త్రంగా వాడుకున్నారని అంటున్నారు.చివరకు నవీన్ పట్నాయక్ ఈ ఆరోపణలను ఖండించినా ప్రజలు విశ్వసించకుండా ఆయనను అధికారానికి దూరం చేశారు. తమిళనాడుకు చెందిన వికె పాండ్యన్ నవీన్ పట్నాయక్‌కు పదిహేనేళ్లుగా కుడిభుజంగా పని చేశారు. పాలనలో ఎన్నో సంస్కరణలకు ఆద్యుడిగా నిలిచారు. అయితే నవీన్ పట్నాయక్‌కు కుటుంబం లేకపోవడంతో పాండ్యన్ సిఎంఒకు ఆయనే అన్నీ తానై వ్యవహరించి దేశవ్యాప్తంగా వివాదస్పద అధికారిగా నిలిచారు. భారత రాష్ట్ర సమితి అధినేత కెసిఆర్ హయాంలో కూడా సిఎంఒలో కార్యదర్శిగా పని చేసిన రాజశేఖర్ రెడ్డి వ్యవహార శైలిపై కూడా ప్రస్తుతం రాజకీయ అధికార వర్గాల్లో దుమారం రేగుతోంది. రాజశేఖర్ రెడ్డి కూడా ప్రజా ప్రతినిధులకు దూరం వస్తే కెసిఆర్, ఏనాడు వారు ప్రజా సమస్యలకు దూరంగా ఉంటే కెసిఆర్‌తో కలిసే అవకాశం కల్పించే వారు కాదని మాజీ ఎంఎల్‌ఎలు అంటున్నారు.తమ అధినేతను కలిసే అవకాశం నిరాకరించడమే కాకుండా అపాయింట్‌మెంట్ పేరుతో గంటల తరబడి నిరీక్షణకు గురి చేసేవాడని వారు చెబుతున్నారు. అధినేత భేటీకి ఈ అధికారమే అడ్డుగా మారడంతో తమ సమస్యలే కాకుండా ప్రజా క్షేత్రంలోని నిజ సమస్యలు కూడా సిఎం దృష్టికి చేరకపోవడం వల్ల ప్రభుత్వం ఎన్ని మంచి పనులు చేసినా అధికారం కోల్పోవలసి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజశేఖర్ రెడ్డి సిఎం కెసిఆర్‌కు నీడలా ఉండేవారు. ఆయన కేంద్ర మంత్రిగా పని చేసినప్పుడు కూడా రాజశేఖర్ రెడ్డి కెసిఆర్ పేషీలో నిర్ణయాత్మక పాత్ర వహించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత కెసిఆర్‌కు చివరి వరకు వెన్నంటి ఉన్నారు. కానీ ఇప్పుడు ఆయన వ్యవహార శైలిపై పలు రకాలుగా ఆరోపణలు వస్తున్నాయి.ఈ మూడు ప్రభుత్వాల పతనానికి సిఎంఒ అధికారుల వివాదం పాత్రనే పూర్తిగా కారణం కాకున్నా అనేక కారణాల్లో ఇదే బలమైన కారణమని వారు ఎన్నో సంఘటనలు ఉదహరిస్తూ చెబుతున్నారు. ఈ అనుభవాల ఫలితమో మరేమిటో గాని నాలుగోసారి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టబోతున్న నారా చంద్రబాబు నాయుడు గురువారం ఎంపీల సమావేశంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన పరిపాలనకు కేంద్రమైన సిఎంఒలో బ్యూరోక్రాట్ల పాలన ఉండదని తానే అన్నీ ఇకపై చూస్తానని, వింటానని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాననే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

# మూడేసి ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడటం ఇది రెండోసారి



న్యూఢిల్లీ,వరుసగా మూడు లోక్‌సభ ఎన్నికల్లో పరాజయం పాలవడం కాంగ్రెస్ పార్టీకి ఆనవాయితీగా మారింది. ఇతర పార్టీలతో అధికారం పంచుకోకుండా చివరిసారిగా పూర్తి పదవీకాలం ప్రభుత్వాన్ని కాంగ్రెస్ నడిపినది 1991-96 మధ్యకాలంలో. ఆ తర్వాత జరిగిన 1996 (140 సీట్లు) ఎన్నికలు, అనంతరం కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉండగా 1998 (141 సీట్లు), 1999 లోక్‌సభ మధ్యంతర ఎన్నికల్లో వరుస ఓటములను మూటగట్టుకుంది. మళ్లీ పాతికేండ్లకు (2014, 2019 ఓటములతో కలిపి) 2024లో మూడు వరుస పరాజయాలను చవిచూడటం.సోనియాగాంధీ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని చేజిక్కించుకున్నాక 1999 పార్లమెంట్‌లో కాంగ్రెస్ అప్పటికి అత్యంత తక్కువగా 114 సీట్లు వచ్చాయి. ఇలా మూడు వరుస ఎన్నికల్లో ఓడిపోయాక 2004లో కేవలం 145 సీట్లతో యూపీఏ పేరుతో తొలిసారిగా సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వం వహించింది. విజయవంతంగా పదేండ్లు పాలించింది. అయితే, 1996 నుంచి 2004 వరకు జరిగిన నాలుగు వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది 150 సీట్లలోపే అనే విషయం తెలిసిందే. ప్రస్తుత బీజేపీ మాదిరిగానే దివంగత ప్రధాని పీవీ నరసింహారావు నాయకత్వంలోని ఈ గ్రాండ్ ఓల్డ్ పార్టీ (జీఓపీ) 1991 పార్లమెంటు మధ్యంతర ఎన్నికల్లో దాదాపు 240 సీట్లు గెలుచుకుంది. మైనారిటీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ చాణక్యుడు పీవీ మరే ఇతర పార్టీకి కేంద్ర మంత్రివర్గంలో చోటు కల్పించలేదు. ఫిరాయింపుల ద్వారా కాంగ్రెస్ పార్టీకి లోక్‌సభలో మెజారిటీని ఆయన సమకూర్చగలిగారు. ఆయన ఐదేండ్ల పాలన తర్వాత 1996 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ చవిచూసిన ఓటమి.. 1977 ఎమర్జెన్సీ ముగిసే సమయంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ దిగ్గజం ఇందిరాగాంధీ పరాజయాన్ని తలపించింది. భారత రాజ్యాంగాన్ని పక్కనబెట్టిన 19 నెలలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 154 సీట్లు మాత్రమే దక్కాయి. 1990ల నాటి పరాజయాల పరంపర వల్ల హస్తం పార్టీ ఎనిమిదేండ్లు అధికారానికి దూరమైంది.ముగ్గురు అధ్యక్షులు- మూడు పరాజయాలు: పైన పేర్కొన్న విషయాలు కాస్త వివరంగా గుర్తుచేసుకుంటే 1996, 1998, 1999 పార్లమెంటు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వరుసగా పీవీ నరసింహారావు, సీతారాం కేసరీ, సోనియాగాంధీల నాయకత్వంలో ఎన్నికల బరిలోకి దిగింది. ఆ మూడుసార్లు కూడా 150లోపు సీట్లు సాధించి లోక్‌సభలో గుర్తింపు పొందిన ప్రతిపక్ష హోదాను దక్కించుకున్నారు. అయితే నెహ్రూ-గాంధీ కుటుంబానికి చెందని పీవీ, కేసరి ఆమోదం కాంగ్రెస్ నాశనమైపోతుందని భావించిన సీనియర్ నేతలు 1998 చివర్లో కలకత్తా మహాసభలో పార్టీ అధ్యక్షురాలు సోనియాకు అప్పగించారు. ఆమె పగ్గాలు ఏడాదిలోపే 1999 సెప్టెంబర్‌లో పార్లమెంటు మధ్యతరగతి ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో చీలిపోయింది. శరద్ పవార్ నాయకత్వంలో ఎన్సీపీ ఏర్పడింది. ఈ చీలిక నేపథ్యంలో జరిగిన ఎన్నికల్లో పైనట్టు సోనియా నాయకత్వంలో సీట్ల కాంగ్రెస్ బలం గతంలో ఎన్నడూ లేనంతగా 114కు దిగజారింది. కానీ, ఆమె అధ్యక్షురాలుగా ఉండగానే 2004 ఎన్నికల్లో ఆర్జేడీ, డీఎంకే, ఎన్సీపీ, ఎల్జేపీ వంటి మిత్రపక్షాల మద్దతుతో కాంగ్రెస్ 145 సీట్లు గెలుచుకున్నప్పటికీ ఘన విజయం సాధించిన మీడియాతో సహా అందరూ వర్ణించారు. ఆ ఎన్నికల్లో బీజేపీ (138 సీట్లు) కంటే అధికంగా కాంగ్రెస్ గెలుచుకున్నది 7 స్థానాలేనన్న విషయం ఎన్డీయే ఓటమితో మరుగున పడిపోయింది. సోనియా హయాంలోనే కాంగ్రెస్ పార్టీ బలం లోక్‌సభలో కనిష్ట స్థాయికి అంతకుముందు 1999లో పడిపోగా, మళ్లీ పదేండ్లకు 2014లో మరోసారి దిగజారింది. 2014లో ఆ పార్టీ 44 సీట్లు మాత్రమే దక్కించుకున్న ఆల్‌టైమ్ రికార్డు సృష్టించింది. 1990లో మూడు వరుస పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ చవిచూసిన ఓటమి 21వ శతాబ్దం మొదటి పాతికేండ్లలో మరోసారి అత్యంత దారుణంగా ప్రత్యక్షమైంది. మొదటిసారి ఎదురైన ట్రిపుల్ పరాజయాల్లో కాంగ్రెస్ పార్టీకి మూడంకెల సీట్లు లభించాయి. 1996లో 140, 1998లో 141, 1999లో 114 సీట్లు కాంగ్రెస్ ఖాతాలో పడ్డాయి. కానీ, రెండోసారి ఎదురైన వరుస పరాజయాల్లో మాత్రం కాంగ్రెస్ లోక్‌సభలో రెండంకెలకే పరిమితం కావడం ఆ పార్టీ శాశ్వత దిగజారుడుకు ప్రత్యక్ష నిదర్శనం. పూర్తి పదవీకాలం ముగిసిన తర్వాత జరిగిన 2014, 2019, 2024 పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వరుసగా 44, 52, 99 స్థానాలు పరిమితం కావడం భారత పార్లమెంటు ప్రజాస్వామ్యంలో చెప్పుకోదగ్గ చారిత్రక వాస్తవం.ప్రాంతీయ పక్షాలు కోలుకున్న సందర్భాలు ఎక్కువ: తెలుగుబిడ్డ పీవీ పార్టీ అధ్యక్షునిగా ఉండగా 1991 లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్‌కు సుమారుగా 240 సీట్లు రాగా, మళ్లీ ఆ పార్టీ డబల్ సెంచరీ దాటింది 2009 పార్లమెంటు ఎన్నికల్లో. క్షేత్ర ఐదేండ్ల యూపీఏ పాలన తర్వాత కాంగ్రెస్‌కు 2009లో 206 సీట్లు దక్కాయి. అయితే, కాంగ్రెస్ బలం అత్యంత కీలకమైన పార్లమెంటుసభలో మరీ కనిష్ఠ స్థాయికి దిగజారినా వరుసగా దాని బలం 44 నుంచి 52కు, అక్కడినుంచి 99 స్థానాలకు పెరగడం అత్యంత ఆరోగ్యకరమైన ఎదుగుదలగా కొందరు కాంగ్రెస్ నాయకులు దేశ రాజధానిలో గర్వంగా చెప్పుకోవడం విశేషం.ఇక కాంగ్రెస్ విషయం పక్కనబెడితే, అనేక నియోజకవర్గాల్లో కొన్ని ప్రాంతీయ పక్షాలు తరచూ తలెత్తే ప్రత్యేక రాజకీయ పరిస్థితుల వల్ల కొన్ని పార్లమెంటు ఎన్నికల్లో అత్యంత తక్కువ సీట్లు గెలుపొందడం, తర్వాత ఆయా ప్రాంతాల శాసనసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తర్వాత మనం చూస్తూనే ఉన్నాం. ఒడిశాలో జరిగిన జోడు ఎన్నికల్లో మొత్తం 21 లోక్‌సభ సీట్లలో ఒక్క సీటు గెలవలేకపోయిన ప్రాంతీయ మాజీ పాలకపక్షం బిజూ జనతాదల్ (బీజేడీ) 147 స్థానాలున్న ఒడిశా అసెంబ్లీలో 51 సీట్లు కైవసం చేసుకోగలిగింది. ఇవే ఎన్నికల్లో ఒకే ఒక్క ఎంపీ గెలిచిన కాంగ్రెస్ కేవలం 11 అసెంబ్లీ స్థానాలే దక్కించుకుంది. అలాగే 2019 పార్లమెంటు ఎన్నికల్లో బీహార్ ప్రాంతీయ పార్టీ ఆర్జేడీ రాష్ట్రంలోని 40 ఎంపీ స్థానాల్లో ఒక్క సీటూ సాధించలేకపోయింది. కానీ, ఏడాదిన్నర తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 243 స్థానాలకు గానూ 80 సీట్లు కైవసం చేసుకుని శాసనసభలో అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఎన్నికల ప్రజాస్వామ్యంలో ఇలాంటి విలక్షణ ఫలితాలను స్వయంగా చూసిన తెలంగాణ కాంగ్రెస్ నేతలు పార్లమెంటు ఎన్నికల ఫలితాలపై విడ్డూరమైన వ్యాఖ్యలతో తమ అజ్ఞానాన్ని బయటపెట్టుకుంటున్నారు. 1990ల నాటి మూడు వరుస ఓటముల తర్వాత 2004లో 145 సీట్లతో సంకీర్ణ కూటమి ద్వారా అధికారంలోకి వచ్చినట్టుగానే 2029 ఎన్నికల్లో హస్తిన పీఠం తిరిగి తమ సొంతం అవుతుందని కాంగ్రెస్ నేతలు అంచనా వేస్తున్నారు. ఉమ్మడి ఏపీలో 2004లో 29, 2009లో 33 ఎంపీ సీట్లను కాంగ్రెస్ గెలుపొందడం అప్పట్లో రెండుసార్లు సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వం

# అసలు మతలబు?

హైదరాబాద్, మద్యం కొరతపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృత చర్చ జరుగుతోంది. గత పదేండ్లలో ఎన్నడూలేనివిధంగా ఇప్పుడు ఒకేసారి పలు కొత్త కంపెనీలకు అనుమతులు ఇవ్వడం వివాదాస్పదమవుతోంది. వ్యూహాత్మకంగా రాష్ట్రంలో కొన్ని రకాల మద్యం బ్రాండ్లకు కొరత ఏర్పడింది.. ఆ సాకుతో కొత్త కంపెనీలకు గేట్లు ఎత్తారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పక్క రాష్ట్రం ఏపీ సహా పలు మద్యం విధానంపై గతంలో ఎన్నో విమర్శలు ఉండేవి. తెలంగాణలో మద్యం కాకుండా పారదర్శకంగా అమలు చేయబడింది. అంతర్జాతీయంగా పేరుగాంచిన బీర్లు, ఆల్కహాల్ బ్రాండ్‌లు తెలంగాణలో లభించేవి. నగరం కాస్మోపాలిటన్ సిటీ కావడంతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కడా మ ద్యం కంపెనీలతో లాలూచీ పడలేదు. డిమాండ్‌కు అనుగుణంగా ఇండెంట్లు పెట్టారు. కానీ, రాష్ట్రంలో కొత్తగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం విధానంలో ఊహించని మార్పు వచ్చిందని మద్యం వ్యా పరులు చెబుతున్నారు. బీఆర్ఎస్ సర్కారున్నపుడు పెట్టిన ఇళ్లలో ఇప్పుడు అయిదో వంతు కూడా పెట్టకుండా ఉద్దేశపూర్వకంగా బీర్లకు కృత్రిమ కొరత సృష్టించారని అంటున్నారు. కొరత తీవ్రం కావడంతో హఠాత్తుగా కొత్త కంపెనీలకు అనుమతులు ఇచ్చినట్లు చెబుతున్నారు. కొత్త కంపెనీలకు ఎం దుకు అనుమతులు ఇచ్చారంటే.. పాత కంపెనీల డిమాండ్‌కు సరిపడా సరఫరా చేయడంలేదన్న ప్రచారం మొదలు పెట్టారని ఆరోపిస్తున్నారు.

ఉద్దేశపూర్వకంగానే బకాయిలు కట్టలేదా?

మద్యం కంపెనీలకు సకాలంలో ఎందుకు ఇండెంట్లు పెట్టలేదన్న ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం ఇస్తున్న విస్మయం గొలుపుతోంది. పాత బకాయిలు సుమారు రూ. 300 కోట్లు ఉన్నాయని, అవి చెల్లించిన కంపెనీలు సరఫరా తగ్గించాయని. డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభు త్వం రాబడిని మాత్రమే చూసిందని, ఉద్దేశపూర్వకంగానే కంపెనీలకు బకాయిలను పూర్తిగా చెల్లించలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బకాయిలు కేవలం రూ.2000 కోట్ల వరకు ఉంటాయని చెప్తున్నారు. ప్రభుత్వానికి ప్రతినెల మద్యం ద్వారా సుమారు రూ.3000 కోట్లకు పైగా ఆదాయం వస్తుందని, ఒక్క నెల ఆదాయాన్ని పాత బకాయిలకు చెల్లించినా సరిపోయేదని అంటున్నారు. ఒకవేళ ప్రభుత్వం వద్ద డబ్బులు లేకపోతే బ్యాంకు ష్యూరిటీలు కూడా ఇచ్చి మద్యం కొనుగోళ్లు చేసే అవకాశం ఉంటుందని మద్యం వ్యాపారులు చెబుతున్నారు. ఉద్దేశపూర్వకంగా జాప్యం చేసి దాన్ని పాత ప్రభుత్వంపై నెట్టే ప్రయత్నం చేసినట్లు విమర్శలు వస్తున్నాయి. కేవలం తమకు అనుకూలమైన సంస్థలను, వాటి బ్రాండ్లను ప్రవేశపెట్టేందుకే పాత బకాయిలు చెల్లించకుండా.. ఇండెం ట్లు పెట్టకుండా కృత్రిమ కొరత సృష్టించారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదంతా ప్రభుత్వ పెద్దల అండదండలతోనే జరిగిందన్న ఆరోపణలు వస్తున్నాయి.

బీర్ల కొరతతో మళ్లీ సిండికెట్?

రాష్ట్రంలో దాదాపు రెండు నెలలుగా బ్రాండెడ్ బీర్లు దొరకడం లేదు. అంతర్జాతీయంగా పేరున్న కింగ్‌ఫిషర్ లైట్ కోసం ఇండ్లు పెట్టిన దుకాణదారులకు రేషన్ పద్ధతిలో సప్లయ్ చేస్తున్నారు. ఏటా వేసవిలో బీర్లకు భారీ డిమాండ్ ఉంటుంది. అయితే ప్రభుత్వ పెద్దలు ఎక్సైజ్ శాఖ వేసవి ప్రణాళికలకు అడ్డు తగిలారని సమాచారం. ఫలితంగా ఏ జిల్లాలో చూసినా బ్రాండెడ్ బీర్ల కొరత భారీగా ఏర్పడింది. రేషన్ పద్ధతిలో వచ్చిన బీర్లను కొంత కమీషన్‌కు బెల్ట్‌షాపులకు విక్రయిస్తున్నారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. ఇలా కమీషన్ల కోసం కొందరు వ్యాపారులు మళ్లీ సిండికెట్ అయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మద్యం దుకాణాల్లో రూ.150-160 ధరకు వచ్చే బీర్లను బెల్ట్ షాపుల్లో రూ.200కి పైగా ధరకు విక్రయిస్తున్నారు. సంస్థ పట్టనట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

కొత్త బ్రాండ్లు తేవాల్సిన అవసరమేంటి?

మద్యాన్ని కృత్రిమంగా నిలిపివేసి కొత్త బ్రాండ్లను తీసుకురావాల్సిన అవసరం ఏమిటని మద్యం ప్రియులు ప్రశ్నిస్తున్నారు. కేఎఫ్ లైట్, స్ట్రాంగ్, అల్ట్రా, 5000, నాకౌట్, బడ్‌వైజర్, ఖజురహో, ఆఫీసర్స్ చాయిస్ వంటి ప్రముఖ బ్రాండ్ల సరఫరా తగ్గడానికి గల కారణాలు ఏమిటో చెప్పాలని మద్యం ప్రియులు డిమాండ్ చేస్తున్నారు. ఏదో మతలబు ఉన్నదని, ముందే ఊహించామని ప్రతిపక్షం ఆరోపిస్తున్నది. ఈ నేపథ్యంలోనే వివాదం డిస్టలరీస్‌తోపాటు ఇతర సంస్థలకు రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ అనుమతి ఇచ్చింది. కొత్త కంపెనీల నుంచి వచ్చే 27బ్రాండ్ల బీర్ల వెనుక ఉన్న మతలబు ఏంటో వివరంగా చెప్పాలని ఇటు ప్రతిపక్ష నాయకులు, అటు మద్యం ప్రియులు డిమాండ్ చేస్తున్నారు.

సంక్షేమ పథకాల అమలుకు ఎక్సైజ్ శాఖే దిక్కు!

గత ప్రభుత్వం ఓ క్రమపద్ధతిలో మద్యం అమ్మకాలు చేపట్టింది కూడా.. 'తెలంగాణను తాగుబోతు రాష్ట్రంగా చేశారు' అని నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న రేవంత్‌రెడ్డి ఆరోపించేవారు. ఇప్పుడు ఆయన అధికారంలోకి రావడంతోనే ప్రజాపాలన పేరుతో సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ఎక్సైజ్ శాఖపై ఆధారపడ్డారని విశ్లేషకులు అంటున్నారు. అందుకే ఎక్కువగా మద్యం అమ్మకాలు జరపాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు అభిప్రాయపడుతున్నారు. పన్నులు, ఫీజుల రూపంలో ఎక్సైజ్ శాఖకు ప్రతినెలా రూ.3 వేల కోట్లకు పైగా ఆదాయం వస్తుంది. ప్రభుత్వానికి కొన్ని పథకాలు అమలు చేయడానికి తక్షణం నిధులు అవసరం కావడంతో మద్యంపై వచ్చే ఆదాయ లక్ష్యాన్ని ఏటా రూ.45వేల కోట్లకు పెంచింది. ఈ నేపథ్యంలోనే ప్రతిరోజూ ఒక్కో మద్యం షాపునకు రూ.50 లక్షల రాబడి టార్గెట్ ఉండాలని ప్రభుత్వ పెద్దలు పథకం రచించినట్లు తెలిసింది. ఈ విధంగా ప్రతిరోజు రూ.130 కోట్ల వరకు రాబడి వస్తే.. నెలకు రూ.3,900 కోట్లు.. ఏడాదికి రూ.46,800 కోట్లు రాబడి సాధించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. కొత్త కంపెనీలకు అనుమతులు ఇచ్చారని చెప్తున్నారు.

# తొలకరిజల్లులతో జీవకోటికి స్వాంతన

వేములవాడ,మృగశిర కార్తె వచ్చిందంటే సకలజనులకు వూరట కలుగుతుంది. అప్పటివరకు గ్రీష్మతాపంతో అల్లాడుతున్న సర్వకోటి జీవాలు తొలకరిజల్లులతో స్వాంతన చెందుతారు. రోహిణికార్తెలో రోళ్లు పగిలే ఎండలు కాస్తాయి. అనంతరం మృగశిర కార్తె వస్తుంది. రుతుపవనాల రాకను మృగశిరకార్తె ఆహ్వానిస్తుంది. చంద్రుడు ఏ నక్షత్రంలో ప్రవేశిస్తే ఆ రాశి ప్రారంభమవుతుంది. జింక తల కలిగివుండటంతో ఈ కార్తెను మృగశిరకార్తెగా వ్యవహరిస్తారు. ఈ కార్తె మనదేశంపై విశేషప్రభావం చూపుతుంది. ఎందుకంటే ఈ రాశిలోనే నైరుతి రుతుపవనాలు భారత్‌లోకి ప్రవేశిస్తాయి. అప్పటివరకు నిప్పులు చెలరేగిన భానుడి కిరణాలు నల్లటి మేఘాల ప్రభావంతో చల్లబడుతాయి. దేశానికి జీవధార అయిన వర్షాలతో నేలతల్లి పులకరిస్తుంది. రైతులు తొలకరి జల్లులు పడగానే దుక్కి దున్ని పంటలు వేసేందుకు సిద్ధమవుతారు. ఏరువాకసాగే కాలం అని కూడా అంటారు.మృగశిర నక్షత్రం దేవగణానికి చెందినది. అధిపతి కుజుడు. రాశి అధిపతులు శుక్రుడు, బుధుడు. ఈ నక్షత్రంలో జన్మించినవారు మంచి అదృష్టం కలిగివుంటారు. సూర్యుడు ఒక్కొక్క నక్షత్రంలో 14 రోజుల పాటు ఉంటాడు. సూర్యుడు ఏ నక్షత్రానికి సమీపంలో ఉంటే ఆ కాలానికి (కార్తె) ఆ నక్షత్రం పేరు పెడుతారు. సౌరమానం ప్రకారం లెక్కించబడటంతో ఈ కార్తెలు ఆంగ్ల గ్రిగోరియన్ క్యాలెండర్ ప్రకారం దాదాపు ప్రతి సంవత్సరం ఒకే తేదిల్లో వస్తాయి. పురాణగాథ ప్రకారం మృగశిరస్సు కలిగిన మృగవ్యాధుడు అను వృతాసురుడు వరప్రభావంచే పశువులను, పంటలను హరించి వేయడం ప్రకృతి భీభత్సాలాను సృష్టించడం, వర్షాలకు అడ్డుపడటం జరుగుతూ ఉండేడిది.

# మిత్రులకు బీజేపీ విదిలించిందెంత ?



న్యూఢిల్లీ,బీజేపీ అంటే తాను అతి పెద్ద జాతీయ పార్టీ అన్న భావంతో ఉంది. సీట్లు తగ్గినా కూడా అదే తీరుని కనబరుస్తోంది అన్నది మంత్రి వర్గ ప్రమాణం లోనే తేలిపోయింది. ఏదో ఇచ్చినట్లుగా మిత్రులకు కొన్ని మంత్రి పదవులు అలా విదిలించింది అని అంటున్నారు నిజానికి మిత్రులు లేకపోతే బీజేపీ బండి కదిలేదే లేదు.కానీ మొత్తం 72 మంది మంత్రులతో మోడీ జంబో కేబినెట్ ని ఏర్పాటు చేస్తే ఎన్డీయే మిత్రులు అందరికీ కలుపి దక్కినవి పట్టుమని పదకొండు పదవులు మాత్రమే. మిగిలినవి అన్నీ బీజేపీ ఖాతాలోకే పోయాయి ఇక ఇందులో కూడా కేబినెట్ ర్యాంక్ పదవులు దక్కించుకున్న వారు ముగ్గురు నలుగురు తప్ప ఎవరూ కారు. ఆ ఏడెనిమిది మందికీ సహాయ మంత్రి పదవుకే దక్కాయి. మరి బీజేపీతో కలసి వెళ్ళినందుకు వచ్చిన లాభమేంటి అన్నది చూడాల్సి ఉంది. కర్నాటకలో కేవలం రెండు ఎంపీ సీట్లు మాత్రమే గెలిచిన కుమారస్వామికి ఒక కేబినెట్ బెర్త్ ఇచ్చారు.అదే 16 మంది ఎంపీలు గెలిచిన టీడీపీకి కూడా ఒక్కటే కేబినెట్ పదవి ఇచ్చారు. కాకపోతే మరోటి సహాయ మంత్రి పదవి దక్కింది. ఇక రెండు ఎంపీ సీట్లు దక్కిన జనసేనకు ఒక్కటైనా మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదో తెలియదు అంటున్నారు.మరో వైపు చూస్తే బీజేపీ కీలక శాఖలను తన దగ్గరే అట్టేబెట్టుకుంది. మిత్రులను బీజేపీ ఎలా లైట్ తీసుకుంటుందో చూడాలీ అంటే మహారాష్ట్ర ఉదంతం చూడాలి. ఒకనాడు కేబినెట్ మంత్రిగా చేసిన ఎన్సీపీ నేత ప్రఫుల్ పటేల్ కి ఈసారి సహాయ మంత్రి ఇస్తామని చెప్పింది బీజేపీ. ఆయన వద్దు అంటే ఓకే అని మిన్నకుంది. అంటే తాము ఇచ్చిన పదవులే తీసుకోవాలి అన్న థియరీ ఏదో అప్లై అవుతోంది అన్న మాట.మరి మెజారిటీ లేకపోయినా బీజేపీ పంతమే నెగ్గుతున్నపుడు మిత్రులకు కేవలం మొక్కుబడిగా పదవులు ఇస్తున్నపుడు బీజేపీతో ఉంటే ఏమి బాగుపడతారు, ఏమి నిధులు వస్తాయన్నది ఏపీ వంటి రాష్ట్రాలు ఆలోచన చేయాలి. అయితే ఇల్లు అలకగానే పండుగ కాదు కాబట్టి కొన్నాళ్ళు ఓపిక పట్టి చూడాల్సి ఉంది.అయితే బీజేపీ మంత్రివర్గం కూర్పు సింహభాగం ఆ పార్టీ తీసుకోవడం వంటివి చూస్తే రాష్ట్రాల డిమాండ్లు ఏవీ తీర్చే ధోరణి అయితే కనిపించడం లేదు అనే అంటున్నారు. ఒక్కసారి గద్దెనెక్కితే మెజారిటీ ఎలా సంపాదించాలో బీజేపీకి బాగా తెలుసు అని విపక్షాలు అంటున్నాయి. అందువల్ల మిత్రపక్షాలతో పాటు ఏ పార్టీకి చెందకుండా తటస్థంగా ఉన్న వైసీపీ బిజూ జనతాదళ్ వంటి పార్టీలు అలెర్ట్ కావాల్సిందే.

# ఉచిత చేపల పంపిణీపై నీలినీడలు

హైదరాబాద్,ఓవైపు వానకాలం మొదలైనప్పటికీ చేప పిల్లల పంపిణీ పథకం అమలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి ప్రక్రియ చేపట్టలేదు. వాస్తవానికి ఇప్పటికే టెండర్ ప్రక్రియను ప్రారంభించాలి. జూలై చివర్లో లేదా ఆగస్టులో చేపల పంపిణీని ప్రారంభించాలి. కానీ ఇప్పటి వరకు అమలుకు టెండర్ ప్రక్రియ ఊసే లేకపోవడం. కేసీఆర్ ప్రభుత్వం ప్రతియేటా మే నెలలో టెండర్ల ప్రక్రియను ప్రారంభించి జూలై లేదా ఆగస్టులో పంపిణీని ప్రారంభిస్తుంది. ఈ విధంగా 2016-17 నుంచి 2023-24 వరకు అంటే ఏడేండ్లలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో 550 కోట్ల చేపలు, రొయ్య పిల్లలను విడుదల చేసింది. దాదాపు రూ. 523 కోట్లు ఖర్చు చేయడం.ఈ పథకం ద్వారా దాదాపు రూ. 32వేల కోట్ల మత్స్య సంపద ఉత్పత్తి అయినట్టు మత్స్యశాఖ. ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. ఈ శాఖకు మంత్రి కూడా లేరు. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి వద్దే ఈ శాఖ ఉంది. ఈ నేపథ్యంలో ఏ అంశమైనా సీఎం దృష్టికి తీసుకెళ్లలేక అధికారులు ఇబ్బంది పడుతున్నట్లు తెలిసింది. ఇందులో భాగంగానే చేప పిల్లల పంపిణీకి సంబంధించి ప్రభుత్వంతో మాట్లాడేందుకు అధికారులకు మార్గం దొరకడం లేదు. ఇప్పటికే రెండుసార్లు పథకం అమలుకు మత్స్యశాఖ అధికారులు లేఖ రాసినట్టు తెలిసింది. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాధానం రాలేదని ఆ శాఖ వర్గాలు తెలిపాయి.పంపిణీకి సంబంధించిన బిల్లులను కూడా ప్రభుత్వం విడుదల చేయలేదు. సుమారు రూ. 104 కోట్లు విడుదల చేయాల్సి ఉంది. చేసిన చేప పిల్లలు సరఫరా చేసిన కాంట్రాక్టర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బిల్లుల కోసం ప్రభుత్వం చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. ఇదిలా ఉంటే చేపల పంపిణీలో అవకతవకలు జరిగాయని వచ్చిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేపల పంపిణీ పథకం అమలుపై ఆసక్తిగా లేనట్టు తెలిసింది.

5 లక్షల కుటుంబాలకు ఉపాధి దూరం..

ఒకవేళ ఉచితంగా చేప పిల్లల పంపిణీ నిలిపివేస్తే 5 లక్షల మత్స్యకార కుటుంబాలు తమ ఉపాధిని కోల్పోయే ప్రమాదం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో సుమారు 6వేల మత్స్యకార సొసైటీలు ఉన్నాయి.



ఇందులో అధికారికంగా 3.75 లక్షల మంది సభ్యులు ఉన్నారు. వీళ్లంతా కేసీఆర్ ప్రారంభించిన ఉచిత చేప పిల్లల పంపిణీ పథకంతో జీవనోపాధి పొందుతున్నారు. ఈ పథకం ద్వారా సుమారు 23 లక్షల టన్నుల చేపలు ఉత్పత్తి అయినట్టు అంచనా. వీటి అమ్మకం ద్వారా కనీసం రూ. 32వేల కోట్ల సంపద సృష్టి జరిగింది. మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతమయ్యారు.

ఉత్పత్తి బంద్.. మళ్లీ దిగుమతులు

చేపల పంపిణీ పథకంతో రాష్ట్రంలో సమృద్ధిగా చేపలు ఉత్పత్తి అవుతున్నాయి. కేసీఆర్ ప్రభుత్వం ఉచిత చేపల పంపిణీ ప్రారంభం అంటే 2016-17లో రాష్ట్రంలో కేవలం 2 లక్షల టన్నుల చేపలు మాత్రమే ఉత్పత్తి అయ్యేవి. అది ఇప్పుడు 4.38 లక్షల టన్నులకు పెరిగింది. ఈ విధంగా గడిచిన ఏడేండ్లలో రాష్ట్రంలో చేపల ఉత్పత్తి సుమారు 125 శాతం పెరిగింది. దీంతో రాష్ట్రంలో ఎక్కడపడితే అక్కడ పుష్కలంగా చేపలు లభించాయి. వర్షాకాలంలో అయితే మత్తళ్లు దుంకినప్పుడు చేపల వరద పారింది. గతంలో రాష్ట్రంలో చేపల ఉత్పత్తి తక్కువగా ఉండటంతో ఏపీ నుంచి దిగుమతి చేసుకునేవాళ్లు. కానీ చేపల పంపిణీతో ఏపీ నుంచి చేపల దిగుమతి పూర్తిగా బంద్ అయింది. ఇంకా రాష్ట్రం నుంచి ఢిల్లీ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాలకు ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ ఎదిగింది. ఇలాంటి పరిస్థితుల్లో చేపల పంపిణీ నిలిపివేస్తే మళ్లీ ఇతర ఉత్పత్తుల నుంచి దిగుమతులు తప్పవనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో చేపల ధరలు పెరిగినప్పటికీ, చేపల ధరలు పెరుగుతున్నాయి.

# పవన్ కు ఆ పదవే కావాలంట?... బీజేపీ కండిషన్స్ ఇవే!



హైదరాబాద్,కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ఇక మిగిలింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కొలువుదీరడమే. ఈ సమయంలో ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరబోతున్న వేళ ఎవరెవరికి ఏయే పదవులు దక్కుతాయి.. అసలు ఎవరెవరు కేబినెట్ లో బెర్త్ లు దక్కించుకుంటారు అనేది కీలకంగా మారింది. ఈ సందర్భంగా ఒక పదవి కోసం పవన్ పట్టుబడుతున్నారని అంటున్నారు.అవును... మరో రెండు రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేయనున్న సంగతి తెలిసిందే. ఈ నెల 12 న ఉదయం 11 గంటలకు చంద్రబాబు ప్రమాణస్వీకారం చేయబోతున్నారు! ఈ సమయంలో చంద్రబాబుతో పాటు ఎవరెవరు ప్రమాణస్వీకారం చేయబోతున్నారనే చర్చ నడుస్తున్న నేపథ్యంలో... పవన్ పోస్ట్ పై ఆసక్తికరమైన చర్చ తెరపైకి వచ్చింది.జాతీయ మీడియాలో వస్తున్న కథనాల మేరకు... జనసేన అధినేత పవన్ కల్యాణ్.. ఉప ముఖ్యమంత్రి పదవి కోసం పట్టుబడుతున్నారట. పైగా ఆ పదవి తానొక్కడికే ఇవ్వాలని.. జగన్ సర్కార్ మాదిరి నలుగురైదుగురు ఉపముఖ్యమంత్రులు ఉండకూడదని అంటున్నారని తెలుస్తుంది. ఇదే సమయంలో... జనసేనకు కనీసం నాలుగు మంత్రి పదవులు కూడా ఇవ్వాలని పవన్ పట్టుబడుతున్నారని అంటున్నారు.అయితే... ఈ విషయంలో చంద్రబాబు "నో" చెప్పారనే కామెంట్లు వినిపిస్తున్నాయి. పవన్ కష్టానికి చంద్రబాబు కచ్చితంగా ప్రతిఫలం ఇస్తారని అంటున్నారు. దీంతో... జనసేనలో ఎవరెవరు మంత్రి పదవుల రేస్ లో ఉన్నారనేది ఆసక్తిగా మారింది. ఇందులో భాగంగా... ముందుగా నాదేండ్ల మనోహర్ పేరు బలంగా వినిపిస్తుందని అంటున్నారు.ఇదే సమయంలో... మండలి బుద్ధ ప్రసాద్, కొణతాల రామకృష్ణ, పులవర్తి అంజిబాబు, కందుల దుర్గేష్, అరణి శ్రీనివాసులు, పంచకర్ల రమేష్, బొమ్మిడి నాయకర్, దేవ వర ప్రసాద్ పేర్లు కూడా మంత్రిపదవుల రేస్ లో ఉన్నాయనే మాటలు వినిపిస్తున్నాయి! మరోవైపు చిరంజీవి, నాగబాబుల నుంచి సిఫార్సులు అందే అవకాశం ఉందని అంటున్నారు.జనసేన సంగతి అలా ఉంటే... కేంద్రంలో రెండు కేబినెట్ బెర్త్ లు సంపాదించుకోవడంతో అటు వైపునుంచి కూడా చంద్రబాబుకు కండిషన్స్ వస్తున్నాయని అంటున్నారు. ఇందులో భాగంగా... బీజేపీకి రెండు మంత్రిపదవులు అడుగుతున్నారని సమాచారం! దీంతో... బీజేపీ నుంచి ఎవరెవరు మంత్రులు కాబోతున్నారనేలోపు పలు పేర్లు తెరపైకి వస్తున్నాయి.ఇందులో భాగంగా... బీసీ కోటాలో ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ కు ఆ అవకాశం దక్కవచ్చని అంటున్నారు. ఇక మిగిలిన జనరల్ కోటాలో మంత్రిపదవికి హెవీ కాంపెటీషన్ ఉందని తెలుస్తుంది. ఈ క్రమంలో బలమైన పేర్లే తెరపైకి వస్తున్నాయి. ఇందులో భాగంగా... కామినేని శ్రీనివాస్, సుజనా చౌదరి ల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.వీరితో పాటు ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డిల పేర్లను లైట్ తీసుకోలేరని చెబుతున్నారు. ఏది ఏమైనా... చంద్రబాబు కేబినెట్ లో జనసేన నుంచి నలుగురు మంత్రులు, బీజేపీ నుంచి ఇద్దరు మంత్రులు ఉండబోతున్నారని మాత్రం నొక్కి చెబుతున్న పరిస్థితి. ఇక ప్రధానంగా పవన్ కల్యాణ్ – ఉపముఖ్యమంత్రి పదవిపై పట్టుబడుతున్నారనేది హాట్ టాపిక్ గా మారింది.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఈటల?

హైదరాబాద్, బీజేపీ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షుడిగా ఈటల రాజేందర్ ను నియమించాలని అధిష్టానం నిర్ణయించింది. ఈ మేరకు రేపు అధికారికంగా ప్రకటన వెలువడనుందని భావిస్తున్నారు. ఇదే విషయమై ఆదివారం ఉదయం ఈటల రాజేందర్ తో ఫోన్లో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడారు. అధిష్టానం దూతగా అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ బిశ్వాస శర్మ ఈటల రాజేందర్ తో చర్చలు జరిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ బాగా పుంజుకుందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు ఇదే ఊపును కొనసాగించాలని శర్మ సూచించారు.తెలంగాణలో అధికారం లోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలని, ఇందుకోసం పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే బాధ్యత స్వీకరించాలని కోరినట్లు తెలిసింది. దీనికి ఈటల కూడా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. రేపు ఈటెల రాజేందర్ కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా తో భేటీ కానున్నారు. రాష్ట్ర పార్టీ వ్యవహారాలపై పూర్తిస్థాయిలో చర్చించనున్నారు. ఆ తర్వాత అధికారికంగా ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

కేంద్ర మంత్రి పదవి ఆశించిన ఈటల

వాస్తవానికి ఈటల రాజేందర్ కేంద్ర మంత్రి పదవిని ఆశించి భంగపడ్డారు. రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రులుగా కిషన్ రెడ్డి, బీసీ సామాజిక వర్గానికి చెందిన బండి సంజయ్ కి అవకాశం కల్పించారు. వీరిద్దరూ సీనియర్ ఎంపీలుగా ఉన్నారు. దీంతో ఈటల కొంత నిరాశకులోనైనట్లు భావిస్తున్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా నియమించేందుకు హామీ ఇచ్చినట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కూడా బీజేపీ అధిష్టానం బీసీ ముఖ్యమంత్రిని ఎజెండాపైకి తెచ్చారు. అప్పుడు కూడా ఈటల రాజేందర్, బండి సంజయ్ పేర్లు చర్చకు వచ్చాయి. కానీ బీజేపీ 8 స్థానాలకే పరిమితమైంది. అయితే బీజేపీ ఫ్లోర్ లీడర్ గా మాత్రం బీసీ సామాజిక వర్గానికి కేటాయించకుండా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మహేశ్వర్ రెడ్డిని నియమించడం గమనార్హం.



# అమరావతి రూపురేఖల కోసం తక్షణం రూ.2 వేల కోట్లు



అమరావతి : అమరావతి రాజధాని నిర్మాణం రూపురేఖలకు ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో సిఆర్‌డిఎ అధికారులు నిధుల సేకరణపై దృష్టి సారించారు. ఇప్పుడున్న ప్రాంతంలో జంగిల్ క్లియరెన్స్, భవనాల ప్రారంభం, రోడ్ల నిర్మాణం తక్షణం రూ.2 వేల కోట్లు అవసరమని అంచనా వేయబడింది. వీటిని సమీకరించుకోవడమా, ప్రభుత్వం నుండి తక్షణావసరంగా తీసుకోవడమా అనేది ఇంకా స్పష్టత రాలేదు. ప్రస్తుత డెవలప్‌మెంట్ నిధుల తక్షణ పనులు చేపట్టామని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత సీక్రెట్ క్లారిటీ తీసుకున్నామని అధికారులు వివరించారు. రాజధాని ప్రాంతంలో రోడ్లను గత నాలుగేళ్లలో తవ్వేశారు. కంకరను సొంత అవసరాలు, ఇతర ప్రాజెక్టులకు. కొంతమంది వైసిపి ప్రజాప్రతినిధుల గురించి రైతులు కూడా ఫిర్యాదు చేశారు.దీంతోపాటు ఇనుము, ఇసుక, ఇతర వైరింగ్ మెటీరియల్, పైపులు మొత్తం తరలించుకుపోయారు. వీరిలో ఇరుక్కుని తరలించే నిందితులను పట్టుకుని పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుత రాజధాని రూపు రేఖలు రావాలంటే గతంలో వేసిన రోడ్లలో ఎనిమిది రోడ్లను మరలా నిర్మించాల్సి ఉందని అధికారులు చూస్తున్నారు. కొన్నిచోట్ల రోడ్లను నాలుగు అడుగుల మేర తవ్వేశారు. మెటీరియల్‌ను వేరేచోట రోడ్లు వేయడానికి వినియోగించారు. ఒకవైపు నిర్మాణం జరుపుతూనే మరోవైపు విచారణ జరపాలని సిఆర్‌డిఎ అధికారులు నిర్ణయించారు. వీటితోపాటు జంగిల్ క్లియరెన్స్‌కే దాదాపు రూ.10 కోట్లకుపైగా ఖర్చవుతుందని లెక్కలేస్తున్నారు. తాత్కాలిక పనులు, కనీస సౌకర్యాలకు ఎకరాకు రూ.లక్ష చొప్పున వేసుకున్నా రూ.350 కోట్లు ఖర్చవుతుందని తేల్చారు. భవనాల పనులు, నిర్మించిన వాటిల్లో సౌకర్యాలు, వీధిలైట్లు, మంచినీటి పైపులైన్లకు ఎంతకాదన్నా ప్రాథమికంగా రూ.400 కోట్ల వరకు ఖర్చవుతుందని నిర్ణయించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో వేల కోట్ల తక్షణ అవసరాల కోసం రూ.2 కావాల్సి ఉందని తేల్చినట్లు తెలిసింది.

రోడ్లు కనిపించడం లేదు

నాలుగు రోజులుగా అమరావతిలో తిరుగుతున్న అధికారులకు కొత్త సమస్య వచ్చింది. గతంలో నిర్మించిన అమరావతి రోడ్లు మాయం అయ్యాయని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. జ్యుడీషియల్ భవనాల నుండి విట్‌కు వెళ్లే దారిలో రోడ్లు పూర్తిగా మాయమయ్యాయని, ఉద్దండ్రాయునిపాలెం, లింగాయపాలెం పరిసరాల్లో మూడు రోడ్లు అసలు కనిపించడం లేదని పేర్కొన్నారు. ఐనవోలు, వెలగపూడి, తుళ్లూరు గ్రామాల సమీపంలో గతంలో వేసిన పైపులైన్లు కనిపించడం లేదు. అసలు రోడ్లు కనిపించకపోవడం ఏమిటనే అంశంపై ఇప్పుడు సిఆర్‌డిఎ అధికారులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం అందరిలో బాధ్యత ఉన్న అధికారులు ఏమని సంప్రదించినట్లు తెలిసింది. మొత్తంగా ఈ వ్యవహారం సిఆర్‌డిఎలో కొంతమంది అధికారులు చుట్టుకోనుందని, వారిపై తీవ్ర చర్యలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం.

# రాష్ట్ర డీజీపీ మార్పు?..

హైదరాబాద్,శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయడానికి చూస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిసింది. ఎన్నికల కోడ్ ముగియడంతో ప్రభుత్వ నిర్ణయాలు అమలుకు, తమకు అనుకూలమైనవారిని కీలకపోస్టుల్లో నియమించేందుకు రంగం సిద్ధమైంది. ఐపీఎస్‌ల బదిలీలు ముగిసిన వెంటనే డీజీపీ మార్పు ఉంటుందని.అది కూడా రెడ్డి సామాజికవర్గం వారికే ఆ ఉన్నత పదవిని కట్టబెట్టే అవకాశం ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. డీజీపీ రేసులో ఇం టెలిజెన్స్ అడిషనల్ డీజీగా ఉన్న శివధర్‌రెడ్డి, ఏసీబీ డీజీగా ఉంటూ ప్రభుత్వ లంచాధికారుల వెన్నులో వణుకుపుట్టిస్తున్న సీవీ ఆనం ద్, హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు. డీజీపీ రేసులో ఉంటారనుకుంటూ న్న హెూంశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ జితేందర్‌కు విజిలెన్స్ అదనపు బాధ్యతలు అప్పగించారు.

డీజీగా ప్రమోషన్ ఇచ్చి.. బాధ్యతలు అప్పగింత?

డీజీపీని మార్చాలనే ఆలోచన వచ్చినప్పటి నుంచి ప్రభుత్వం సీనియర్ ఐపీఎస్ శివధర్‌రెడ్డి వైపే మొగ్గు చూపుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. అడిషనల్ డీజీ ర్యాంకులో ఇం టెలిజెన్స్ చీఫ్ శివధర్‌రెడ్డికి డీజీపీగా ప్రమోషన్ ఇవ్వబడుతుంది. ప్రస్తుతం డీజీపీ ర్యాంకులో నలుగురు సీనియర్ ఐపీఎస్‌లు కొనసాగుతున్నారు. రవిగుప్తతోపాటు మాజీ డీజీపీ అంజనీకుమార్, సీవీ ఆనంద్, జితేందర్ ఉన్నారు. డీజీపీ ర్యాంకులోనే విజిలెన్స్ డీజీగా ఉన్న రాజీవ్రతన్ గుండెపోటుతో చనిపోయారు.టీఎస్ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్‌గా పనిచేసిన సందీప్ శాండిల్య కొద్దిరోజుల క్రితం పదవీ విరమణ పొందినా, ఏడాదిపాటు పదవీకాలం పొడిగించారు. ఈ రెండు డీజీపీ ర్యాంకులు ఖాళీగా ఉండటంతో ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్న కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీగా ఉన్న శివధర్‌రెడ్డికి డీజీపీలుగా పదోన్నతి కల్పించారు.. శివధర్‌రెడ్డికి డీజీపీ బాధ్యతలు అప్పగిస్తారని సమాచారం. ఆ స్థానంలో సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి లేదా ఐజీ రమేశ్‌రెడ్డిని నియమించే అవకాశం ఉంది.



మొదట్లో ముఖ్యమంత్రితోనే..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా శివధర్‌రెడ్డి రేయింబవళ్లు పనిచేస్తున్నారు. ముఖ్యమంత్రి ఏ వెళ్లినా.. తోడుగా శివధర్‌రెడ్డి ఉంటున్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే లూప్‌లైన్‌లో ఉన్న పలువురి సీనియర్ ఐపీఎస్‌లకు కీలక పోస్టులు ఇప్పించడంలో శివధర్‌రెడ్డి కృషి చేశారని పోలీసులు చెబుతున్నారు.

ఐజీల నుంచి ఎస్పీల వరకూ..

రాష్ట్రంలో అత్యంత కీలకమైన పోలీస్ శాఖలో భారీ ప్రక్షాళనకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. పోలీసుశాఖ బదిలీలకు సంబంధించి ఇప్పటికే ఫైలు కదిలినట్లు సమాచారం. రాచకొండ, కరీంనగర్, వరంగల్, రామగుండం కమిషనర్లకు స్థాన చలనం కలిగే అవకాశం ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. రెండు మల్టీజోన్లలోనూ ఐజీలకు బదిలీలతోపాటు పలు అడిషనల్ డీజీలకు సైతం కొన్ని శాఖలను కేటాయిస్తారని ప్రచారం సాగుతోంది. ఖాళీగా ఉన్న ట్రాఫిక్ అడిషనల్ సీపీ పోస్టును భర్తీ చేస్తారని తెలిసింది.

# బయటపడుతున్న ధరణి అక్రమాలు...

హైదరాబాద్, ధరణి పోర్టల్ చుట్టూ వివాదాలు సద్దు మణగలేదు. ధరణిని అడ్డం పెట్టుకుని చేసిన చేతివాటాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ప్రభుత్వ భూములను కిందిస్థాయిలో అధికారులు కూడా అమ్మేసుకున్నారు. గ్రామాల్లో ధరణితో తాము నష్టపోతున్నామంటూ ఆందోళనల చెందుతున్న వారి సంక్య పెరుగుతున్నాయి.ధరణితో కెసిఆర్, ఆయన అనుచరులు భూములను కాజేసిన వ్యవహారం మెల్లగా బయటపడుతోంది. తాజాగా రాంగారెడ్డి శంషాబాద్‌లో ప్రభుత్వ భూములను కాజేసిన తీరు ఆవ్చర్యం కలిగిస్తోంది. అయితే ధరణి మొదలు పెట్టినప్పటి నుంచే వివాదాలు, రైతుల ఆత్మహత్యల బెదిరింపులు, పంచాయితీలు, కొట్లాటలు నడిచాయి. అక్రమాలను పట్టించుకోని కెసిఆర్.. ధరణిపై విమర్శలు చేసే వారిని బంగాళాఖాతంలో విసిరేయాలని కెసిఆర్ స్వయంగా పిలుపునిచ్చారు. ఆయన ఎన్నికల ప్రచారం అంతా ఇలాగే సాగింది. మొత్తంగా ధరణి పోర్టల్ వివాదం తెలంగాణలో పెను రాజకీయ ప్రకంపనలను రేపింది. కాంగ్రెస్ అధికారం చేపట్టాక కోదండరెడ్డి అధ్యక్షతన కమిటీ వేసింది. కమిటీ దీనిపై లోతుగా అధ్యయనం చేస్తోంది.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com